# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

### మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాధవ్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాధవ్ అన్నారు సోమవారం హైదరాబాదులోని టూమర్ రిజల్ట్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ లో సమాచార హక్కు చట్టం 2005 పై రెండు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. మొదటి రోజైన సోమవారం నాడు జరిగిన శిక్షణ తరగతుల్లో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టపడడం పరచడానికి, రాష్ట్రంలోని ప్రతి పౌరుడు సమాచార చట్టం హక్కు ద్వారా ఏమేమి సమాచారం పొందవచ్చు తెలుసుకోవడానికి అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అవకాతవకలను సమాచార హక్కు ద్వారా ప్రశ్నించడానికి ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఈ హక్కులు ఉపయోగపడతాయని అని తెలిపారు ఈ హక్కులను సాధించడానికి ప్రతి పౌరుడు కూడా విధిగా సమాచార హక్కు గురించి తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కంపెనీలో పనిచేసిన ఉద్యోగులు అదేవిధంగా విశ్రాంతి ఉద్యోగుల లకు సంబంధించిన రావాల్సిన గ్రాడ్యుటి పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, సెటిలింగ్ అలవెన్స్ తదితర చెల్లింపులపై సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసు కోవచ్చు అని అన్నారు ఎవరు అన్నారు. అదేవిధంగా కార్మి కులకు సంబంధించిన గృహ వసతి, ప్రమోషన్ పాలసీ బదిలీలు అరె తదితర విష యాల్లో కూడా ప్రశ్నించే విశృత అధికారము ఈ సమాచార హక్కు చట్టానికి ఉందని తెలిపారు. ఈ విషయాలపై అవగాహన పెంచుకోవడానికి నిర్వహించిన రెండు రోజులపాటు శిక్షణ తరగతుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ డిపార్ట్మెంట్లు చెందిన ఉద్యోగులు అధికారులు అదేవిధంగా మంచిర్యాల రామగుండం, హైదరాబాదు ప్రాంతాల నుంచి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున ఆళవందార్ వేణుమాధవ్ రాళ్ల బండి రాజన్న, పెద్దపల్లి కోటిలింగం, మెరుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




# చెన్న కేశవ స్వామి కళ్యాణంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు






**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహొత్సవంలో పాల్గొనీ స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్,భూపతి రెడ్డి,అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవాలు అందించాలి

### మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్.

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గత ప్రభుత్వంలో మంజూరైన పల్లెదావకాణ సీనియర్ నర్స్ గా నియమితులైన సంధ్య ని అభినందించి శాలువతో సన్మాన చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజు అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించాలని సూచించారు. అలాగే చుట్టూ పక్కల గ్రామ ప్రజలు వైద్య సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్ కుమార్, మాజీ ఎంపీటీసీ అంబాజి,మాజీ ఉప్ప సర్పంచ్ అజిజ్,అరిఫ్, హెల్త్ అసిస్టెంట్ మల్లయ్య,సిబ్బంది సువర్ణ,సుజాత,కవిత,సరస్వతి, మాధవి,శారద, జయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



### సింగల్ విండో డైరెక్టర్ ఇస్లావత్ నాగులు నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన బూత్కూరి తుకారం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ నాగుల నాయక్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బాల లక్ష్మయ్య, లోడిగా తిరుపతయ్య, యువజన కాంగ్రెస్ మండల నాయకుడు బర్కం గణేష్, వెంకటయ్య, శ్రీశైలం, భరత్, కృష్ణయ్య, రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ముగిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి ఉత్స వాలు ఘనంగా ముగిశాయి. శనివారం రోజు ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఆల యంలో గ్రామ ప్రజలు స్వామి వారి కల్యాణం లో పాల్గొని తలంబ్రాలు తీసు కొని స్వామివారి ఆశీర్వాదం ఉందా.రు సాయంత్రం హెూమం గ్రామంలో ప్రజలు పల్లకి సేవ తీశారు. సోమవారం తెల్లవారు జామున ప్రాతకాల అర్చనల నులతో రథోత్సవం (తేరు) గ్రామంలో ప్రధాన వీధులలో భక్తులు కోల టాలు భజన పాటలతో ,మహిళలు బతుకమ్మ డీజే డాన్స్ ఆట పాటలతో భారీ సంఖ్యలో పాల్గొని తేరు ను ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్,( రామగుండం),** ఎన్.టి.ఆర్ నగర్ అడ్డగుంట పల్లి లో సాయికుమార్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాగూర్ లు హాజరై రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# బీసీ కులగరణ పేరుతో మరొకసారి బీసీలకు మోసం

### బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేవలం బీసీల కోసమే కులగలను చేస్తామని చెప్పి దాని సమగ్ర కుల గనక మార్చి ఇష్టం ఉంటే కులం చెప్పండి లేదంటే లేదు అని ఆప్షన్ పెట్టడం చాలా వరకు పట్టణాల్లో గాని గ్రామాలు గాని కుటుంబాల దగ్గర కూడా సమగ్ర సర్వే అధికారులు వెళ్లలేకపోవడ, ముఖ్యంగా బీసీల లెక్కల విషయంలో తక్కువ చేసి చూపడం జరిగింది.ఆయా కులాల సంఖ్యనేమో 10 శాతం పెరుగుతుంది బీసీల కాడికి వచ్చేసరికి ఏమో మూడు శాతం పెరుగుతుంది. ఇదెక్కడి న్యాయం. అని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షుడు మేకల రాజేందర్ ఈ విషయంపై ముఖ్య మంత్రి ఆలోచించాలి గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే సంపూర్ణంగా చేయడం జరిగింది ఆ సర్వేను బయటపెట్టి ఈ సర్వే ని పోల్చి బీసీలను సరైన విధంగా లెక్కలు తీస్తే న్యాయం జరుగుతుంది ఈ తప్పుడు లెక్కలతో స్థానిక సంస్థలలో బీసీల వాటా తగ్గించడానికి మరొక అన్యాయం చేస్తున్నట్టు కనబడుతుంది కాబట్టి బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి వెంటనే సత్వర చర్యలు తీసుకొని గత ప్రభుత్వం చేసిన సమగ్ర సర్వే మరియు ఈ సర్వే ని బేరీజు వేస్తూ సమగ్రంగా రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తున్నాను.

# ప్రభుత్వ చీఫ్ విప్ బిర్ల ఐలయ్య నీ కలిసిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదారాబాద్ లోని ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం పలు అంశాలపై చర్చించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో తది తరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

### తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం సరికాదు

### మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి వంశీకృష్ణ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణపై వివక్ష చూపి, నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,రాజేష్ రెడ్డి,వంశీ కృష్ణ, కలిసి

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీహార్ కు, ఢిల్లీకి, బిజెపి పాలిత రాష్ట్రాలకు నిధులు కేటాయించి, తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హెూదా, తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్,





మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు బడ్జెట్?లో నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను స్వయంగా కలిసి విన్నవించిన బడ్జెట్ లో కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం బుట్ట దాఖలు చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.8 మంది బిజెపి ఎంపీలు రాష్ట్రానికి నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని, ముఖ్యంగా మహబూబ్ నగర్ ఎంపీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హెూదా విషయం, జిల్లాకు సంబంధించిన విషయాలు గాలికి వదిలేసి ముఖ్యమంత్రి గారిని విమర్శించడమే లక్ష్యంగా పనిచేస్తూ, జిల్లా ప్రయోజనాలను పూర్తిగా గాలికి వదిలేసిందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డుకు ఎంపికైన చిన్నారులు.....

**అగ్నిధారా న్యూస్, భీమారం మండలం, ఫిబ్రవరి 3:** తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో మీనాక్షి నృత్య కళానిలయం మెట్పల్లి వారి చేత ఆదివారం రోజున మెట్పల్లి పట్టణంలో నిర్వహించబడిన పేరుని నృత్యోత్సవం 2025 లో భాగంగా తెలంగాణ సాంప్రదాయ పేరుని నృత్యం లో ఒకేసారి 216 మంది విద్యార్థులచే నృత్యం స్థానిక మెట్పల్లి అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. వేదికపై ప్రదర్శనను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జూరీ మెంబర్ అశోక్ కుమార్ తిలకించి తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా పెద్ద మొత్తంలో నిర్వహించడం ఇదే మొదటిసారి అని కొనియాడారు. ఇందులో భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన గుట్ట వంశిక తండ్రి గంగాధర్, వడ్లకొండ అక్షిత తండ్రి సుదర్శన్ ఈ వేదికలో పాల్గొనగా వీరికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి మెమొంటో ప్రశంసా పత్రం అందించారు.

